# DD9 వార్త

తెలుగు దినపత్రిక

గురువారం 19-03-2026

## ఈ అవ్వకోసం.. ఎవరైన అపన్నహస్తం!!

- కూనూరు అశోక న్నంపెట్టి ఆకలితీర్చె,,,,
- ఏటూరునాగారం బస్టాండులో బసచేసే,,,
- చలికివనుకుతు, ఎండకు అవ్వక నీన్నిపెట్టి,,,
- కన్నకొడుకులు ఏమైపోయరో ఉన్నార లేరా..



9



# దండకారణ్యంలో ఆటవిడుపుగా అన్నలు...!!

- మిలట్రీ కమిటిమొత్తానికి తుపాకులతో సరెండర్..
- పెద్దమొత్తం కోట్లలొడ బ్బులతో డంప్ చిక్కెను...
- రెండొవిడతలోచత్తీష్ గడ్,3వ విడతన ఒడిశాలో...
- ఓడిశా ప్రభుత్వం మవొయిస్టు లకు ఆహ్వానం పలికె..
- జనజీవనంలోకి అడుగుపెడుతున్న అన్నలకు అన్నివిధాలుగ ఆదుకుంటామని డి జి పి కూడా తెలిపె...



7

అడవిలో అన్నలకు ఆయువుపట్టుగా ఉన్నదండకారణ్యంను వదిలేసి భారీమొత్తంలో లొంగిపోయారు మిలట్రి టీమ్ తుపాకులతో ఒడిశాప్రభుత్వం, డి జి పి ఎదుటలొంగిపోవడం కలకలం రేపింది చత్తీష్ గడ్ లొ భారీ ఎత్తున లొంగిపోయిన విషయం విదితమె అయింది బాగాపట్టున్న ఈరాష్టంలో పెద్దకేడర్ అంతా వివిద ఎన్ కౌంటర్లలో మృతిదారు మిగిలింది మిలట్రిటీమ్ మాత్రమె ఉంది అయితె ఆపరేషన్ కగార్ మార్చి 30 డెడ్ లైన్ దగ్గరపడుతుంది తుపాకుల తూటాలకు బలవ్వడం ఎందుకని నిశ్చయించుకుని లొంగిపోయారు .

**అన్నలకు ఆహ్వానం పలికిన ప్రభుత్వం...!!**

లొంగీపోయిన మావొయి స్టులకు భారీ ఎత్తుననజరాన పలికింది ఆహ్వానిస్తు అన్నివిధాలుగా ఆధుకుం టామని ప్రభుత్వం హామి ఇచ్చింది,,ఈక్రమంలోనె అందుకుకావలసిన ఏర్పా ట్లను చేశారు,పున రావాసం కల్పించుటకు పటిష్టమైన చర్యలను చేపట్టింది, ప్రభుత్వానికి కూడా నక్సల్స్ పెద్ద ఎత్తున లొంగిపోవడం అదనపుభారం తగ్గిన ట్లయింది, అడవుల్లో మొహ రించిన పోలీసు బలగాలు వెనక్కువచ్చెందుకు పూను కుంటున్నారు

ఏటూరునాగారంక్రైం డిడి9వార్త మార్చి18

## కాలనీ మధ్యలో ఆర్టిఎ ఆఫీసు

- ప్రజలకు ట్రాఫిక్ తిప్పలు
- ఆర్‌టీఏ కార్యాలయాన్ని మరో చోటకు తరలించాలి
- బీఆర్ఎస్ నేతల డిమాండ్



9

## కాటాపురం రామాలయంకు ఇక ప్రగతి రోజులు..!!

- రామాలయం కమిటీ ఎన్నిక ఘనంగా నిర్వహణ
- సర్పంచ్ శ్రీ దిడ్డి మోహన్ రావు ఆధ్వర్యంలోఎన్నికలు..



7

# చిన్న వయస్సు...పెద్ద మనసు...

- వెంకటాపూర్ లో బ్యాంక్ క్రెడిబులిటి పెంచుతున్న టీజీబీవీ మేనేజర్ సుమన్
- నిబద్ధతతో విధి నిర్వహణ చేస్తున్న మేనేజర్
- రైతులు, మహిళలు ఖాతాదారులకు సేవలు
- ఖాతాదారులకు ఇబ్బందులు లేకుండా చూడడమే ఆయన సంకల్పం
- రైతులకు పంట రుణాలు మంజూరు,
- మహిళల కు ఆర్థిక స్వావలంబనకు చేయూత
- మూడుసార్లు బెస్ట్ మేనేజర్ అవార్డు గ్రహీత
- మంత్రి సీతక్క చేతుల మీదుగా అవార్డు తీసుకున్న వైనం
- బ్యాంకు చరిత్రలోనే ఇలాంటి మేనేజర్ రాలేదంటున్న ప్రజలు
- బ్యాంకు సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలి
- బ్యాంకు సిబ్బంది, ఖాతాదారుల సహకారంతోనే ముందుకు టీజీబీవీ వెంకటాపూర్ మేనేజర్ మామిండ్ల సుమన్





**డీ డీ 9 వార్త, ములుగు :**

తెలంగాణ రాష్ట్రము ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ గా పని చేస్తున్న సుమన్ ఎంతో నిబద్ధతతో వ్యవహరిస్తూ బ్యాంకు క్రెడిబుల్టిని పెంచుతున్నారు. ఆయన తన విధి నిర్వహణలో చేసిన సేవలకు గుర్తింపుగా ఇప్పటివరకు మూడుసార్లు బెస్ట్ మేనేజర్ అవార్డు రావడం జరిగింది. ఈ అవార్డును పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా అందుకోవడం విశేషం. బ్యాంకు చరిత్రలోనే గతంలో ఇంత నిబద్ధత, సేవా భావం, క్రమశిక్షణ కలిగిన మేనేజరు రాలేదని ఖాతాదారులు పేర్కొంటున్నారు. చిన్న వయసులోనే తన పని చేసిన చోట ఖాతాదారుల ప్రశంసలను పొందడం జరుగుతుంది. ఇలాంటి వృత్తి ధర్మాన్ని కాపాడే అధికారిపై డిడి 9 వార్త దినపత్రికలో ప్రత్యేక కథనం ప్రచురిస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. వివరాలలోకి వెళితే... ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి ప్రత్యేక జిల్లా ఏర్పడ్డ భూపాలపల్లి జిల్లా రేగొండ గోరుకొత్తపల్లి గ్రామానికి చెందిన సుమన్ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి 2013 జూలైలో




విధుల్లో చేరడం జరిగింది. చల్లగరిగే, చే, నల్లబెల్లి మండలాల్లో ఉన్న తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఎంతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించారు. ప్రస్తుతం వెంకటాపూర్ బ్రాంచ్ లో మేనేజర్ గా విధులు నిర్వహిస్తూ మహిళలకు, రైతులకు రుణాలు అందజేస్తూ వారికి చేయూ తనందిస్తున్నారు. గోల్డ్ లోన్లు, వ్యవసాయ రుణాలు, డిపాజిట్ల సేకరణలు ముందున్నారు. నాబార్డ్ ఆధ్వర్యంలో అగ్రి ఇన్ఫ్రా ఫండ్ కింద హార్వెస్టర్ మిషిన్లు, ట్రాక్టర్లు, డైరీ ఫామ్ లకు రుణాలు అందించి రైతులను ప్రోత్సహిస్తున్నారు. బ్యాంకుకు వచ్చే ఖాతాదారులతో మాట్లాడుతూ వారి సమస్యలను అర్థం చేసుకుంటూ సమస్యల పరిష్కారానికి మేనేజరు కృషి చేస్తున్నారు.

### బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**మేనేజర్ చిగురుమామిళ్ల సుమన్**

ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్న తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వెంకటాపూర్ మేనేజర్ చిగురుమామిడి సుమన్ తెలిపారు. బ్యాంకులో డిపాజిట్ డబ్బులకు 8 శాతం వడ్డీ చెల్లిస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు ఫోర్త్ లింకేజీ కింద రూపాయల 20 లక్షల వరకు రుణమందిస్తున్నామని వివరించారు. మహిళా ముద్ర యోజన కింద మహిళలకు వ్యక్తిగతంగా ఒక్కొక్కరికి 50,000 చొప్పున 10 మందికి ఐదు లక్షలు అరుణంగా అందజేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఖాతాదారులు బ్యాంకు సిబ్బంది (ఫీల్డ్ ఆఫీసర్లు విక్రమ్, నితిన్ రెడ్డి, క్యాషియర్ మనీష్), బ్యాంకు ఉన్నతాధికారుల సహకారంతో తాను బ్యాంకును అభివృద్ధి పథంలో తీసుకుపోతున్నట్లు మేనేజర్ సుమన్ తెలిపారు.

# ప్రభుత్వ హామీలను వెంటనే అమలు చేయాలి...

- ఎమ్మార్వోకు బీజేపీ వినతిపత్రం

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 18 (డిడి9 వార్త):**

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, అలాగే నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు రామగుండం ఎమ్మార్వో కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం బీజేపీ మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ మరియు గుండెబోయిన భూమయ్య ఆధ్వర్యంలో నిర్వహించబడింది. బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి పాల్గొని వినతిపత్రాన్ని ఎమ్మార్వో కి అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ...., రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని, అయితే రెండు సంవత్సరాలు గడిచినా వాటిలో ఇప్పటి వరకు ఏ ఒక్కటి అమలు కాలేదని విమర్శించారు. యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు పెన్షన్లు,



కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం వంటి హామీలు ఇంకా అమలు కాలేదని పేర్కొన్నారు.

**రైతుల సమస్యలపై ఆందోళన**

మండలంలో రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతు భరోసా సమయానికి అందకపోవడంతో అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అర్హులైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఆసరా పెన్షన్లు అందడం లేదని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు. పేదలకు గృహ నిర్మాణ పథకం కింద ఇళ్ల మంజూరు ఆలస్యం అవుతుందని, భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ఇచ్చిన దరఖాస్తులు ఇంకా పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు, వీధి దీపాల సమస్యలు అధికంగా ఉన్నాయని, వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో ని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ముసుకుల భాస్కర్ రెడ్డి, సుల్వ లక్ష్మీనరసయ్య, కోడూరి రమేష్, మాదరబోయిన రాకేష్, రామగిరి నరేష్, పాకాల నరసింహారెడ్డి, ఎల్తూరి సరిత, ఎల్తూరి రాజయ్య, అంకరి భరత్, ఆకునూరి రమేష్, కొమురవెల్లి విశ్వనాథ్, ఇరుగు రాళ శివ, ఆలకుంట మహేష్, గోగుల రమేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి సహాయ కమిటీ సమావేశం

**డీ డీ 9 వార్త, ములుగు :**

వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామ పంచాయతీ పరిధిలోని రాజేశ్వరరావు పల్లి అంగన్వాడి సెంటర్లో అంగన్వాడి స్థాయి పర్యవేక్షణ మరియు సహాయ కమిటీ సమావేశం అంగన్వాడీ టీచర్ కొండ మాధవి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ ఉపసర్పంచ్ కొండ తిరుపతి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలో వచ్చే సరుకులను గర్భిణీలు, బాలింతలు, టి హెచ్ ఆర్ తల్లులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా లీడర్ పంజవేని స్వరూప, హెల్పర్ ఎనగంటి దివ్య మహిళలు రెడ్డి స్వర్ణలత, దిగిని రసన్య, తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీదేవి పేటలో రంజాన్ తోఫాల పంపిణీ

- కుల మతాలకతీతంగా కలిసి ఉండాలి
- గ్రామ సర్పంచ్ బొమ్మ కంటే వంశావతి రమేష్
- అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు కొత్తపల్లి ఆనందం

**డీ డీ 9 వార్త, ములుగు :**

మదీనా మజీద్ లక్ష్మీదేవి పేటలో ఈద్ ముబారక్ రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సర్వర్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ వంశవతి రమేష్, ఉపసర్పంచ్ కొండ తిరుపతి అంబేద్కర్ వాది కొత్తపెల్లి ఆనందం, కలాం ఫౌండేషన్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ పెండ్యాల సలేంద్రం, మైనార్టీ నాయకులు మమ్మద్ సాదిక్ ,సయ్యద్ ఖాసిం, పఠాన్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు. లక్ష్మీదేవి పేట, బూరుగుపేట, నల్ల గుంట గ్రామాలకు చెందిన సుమారు 50 మంది ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ తోఫా, రంజాన్ ముబారక్ బట్టల పంపిణీ జరిగింది.

## రంజాన్ తోఫాలు పంపిణీ చేసిన కౌన్సిలర్ గుంటోజు పావని

**డీ డీ 9 వార్త, ములుగు :**



ములుగు జిల్లా కేంద్రంలోని నాల్గవ వార్డు నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రంజాన్ పర్వదినం సందర్భంగా రంజాన్ తోఫా ద్వారా ముస్లిం సోదర, సోదరీమణులకు బట్టలు పంపిణీ పథకం ఏర్పాటు చేయగా అందులో భాగంగా ములుగు పట్టణ నాల్గవ వార్డు కౌన్సిలర్ గుంటోజు పావని గారు తన వార్డులోని ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ తోఫా బట్టలు పంపిణీ చేశారు.

అనంతరం గుంటోజు పావని గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే సెక్యులరిజం అని, మనిషిని మతంతో కాకుండా మానవత్వంతో చూస్తూ, మనిషికి నిజమైన స్వేచ్ఛ, స్వాతంత్రాలను ప్రసాదించి, వారి విశ్వాసాలకు అనుగుణంగా రంజాన్ తోఫా పథకం ద్వారా ముస్లిం సోదర, సోదరీమణులకు బట్టలు పంపిణీ చేయడం నిజంగా చాలా గొప్ప పథకమని అన్నారు. అన్ని మతాలను సమంగా గౌరవించి, సమానత్వాన్ని ప్రసాదించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కొన్ని పార్టీలు రాజకీయాల కోసం రాజకీయాల్లో అభివృద్ధి చెందడం కోసం, అధికారం కోసం మతాలను, ప్రాంతాలను ఉపయోగించుకొని గద్దెనెక్కుతున్నారని, కానీ కాంగ్రెస్ పార్టీ అన్ని మతాలను గౌరవిస్తుందని, అన్ని మతాలకు వారి యొక్క విశ్వాసాలకు అనుగుణంగా ఉండి సెక్యులరిజంను పాటిస్తుంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే మానవత్వం కలిగిన పార్టీ అని, మనిషిని మతాలు, ప్రాంతాలు, కులాలతో కాకుండా సమంగా చూసే ఏకైక పార్టీ అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు షర్ఫుద్దీన్, రబ్బానీ, మహమ్మద్ హర్షద్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## అకాల వర్షంతో మొక్కజొన్న పంట నష్టం...

- **వెన్నంపల్లి గ్రామంలో రైతులకు భారీ నష్టం**
- **పరిస్థితి పరిశీలించిన మాజీ ఎంపీపీ**
- **రైతులకు ధైర్యం చెప్పిన సర్పంచ్ కలవేన రమా రమేష్**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 18 (డిడి9 వార్త):**

కాల్వశ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామంలో రాత్రి కురిసిన అకాల వర్షం కారణంగా మొక్కజొన్న పంట తీవ్రంగా దెబ్బతింది. చేతికొచ్చిన పంట నేలకొరిగిపోవడంతో పాటు కొన్ని మొక్కలు విరిగి పడినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే శ్రీరాంపూర్ మాజీ ఎక్స్ ఎంపీపీ సారయ్య గౌడ్ గ్రామాన్ని సందర్శించి, పంట నష్టాన్ని పరిశీలించారు. రైతులతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకుని, ఈ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రైతులు ధైర్యం కోల్పోవద్దని, ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కలవేన రమా రమేష్, ఏఎంసీ డైరెక్టర్ కలవేన రాజయ్య, వార్డు సభ్యులు ఉడుత మౌనిక దేవేందర్, బండి కవిత తిరుపతి, బియాల చిన్న లింగయ్య, తొట్ల శ్రీనివాస్, ఆవుగాని భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహను కలిసిన యశస్విని రెడ్డి పాలకుర్తి ఆరోగ్య సమస్యలపై వినతి

**పాలకుర్తి మార్చి 18(డిడి 9 వార్త)**



హైదరాబాద్ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహను పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి హైదరాబాద్ లోని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు ముఖ్య అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ ప్రజల ఆరోగ్య సదుపాయాల అభివృద్ధి దిశగా తీసుకోవాల్సిన చర్యలను మంత్రికి వివరించారు ప్రత్యేకంగా కొడకండ్ల మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రస్తుతం కేవలం 7 పడకలతో మాత్రమే సేవలు అందిస్తున్నదని, పెరుగుతున్న జనాభా, రోగుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని ఆ ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేయాల్సిన అత్యవసరత ఉందనీ ఎమ్మెల్యే వివరించారు. ఈ మార్పు వల్ల ప్రాంతీయ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని అత్యవసర పరిస్థితుల్లో సమీప ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తగ్గుతాయని తెలియజేశారు ఎమ్మెల్యే విజ్ఞప్తిని శ్రద్ధగా విన్న మంత్రి శ్రీ దామోదర రాజనరసింహ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో చర్చించి ఆసుపత్రి అప్గ్రేడేషన్‌కు అవసరమైన చర్యలు తీసుకుంటానని మంజూరుకు పూర్తిగా సహకరిస్తానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా యశస్విని రెడ్డి మంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తూ పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం తరఫున మరింత సహకారం అందించాలని కోరారు

## నవోదయ ఎంట్రన్స్ పరీక్షలో మరోసారి సత్తా చాటిన ఎక్స్ లెంట్ భాషా హై స్కూల్ విద్యార్థిని

**మణుగూరు. మార్చి 18(డి డి 9వార్త)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు. నవోదయ ఎంట్రన్స్ పరీక్షలో ఈ బయ్యారంలో గల ఎక్స్ లెంట్ భాషా హై స్కూల్ విద్యార్థిని శేరు వేదాన్సిక అత్యంత ప్రతిభ కనబరచి 17వ ర్యాంకును సొంతం చేసుకొని, ఆరవ తరగతికి సీటు సాధించారని ఎక్స్ లెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ తెలిపారు. సీటు సాధించినందుకు పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందిస్తూ సత్కరించారు. ఈ సందర్భంగా ఎక్స్ లెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న సాధారణ విద్యార్థులకు ఎంట్రన్స్ పరీక్షలలో సత్తా చాటేలా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ విద్యాసంస్థల డైరెక్టర్లు ఖాదర్ షరీఫ్, యాకూబ్ షరీఫ్, ముక్కు నరసారెడ్డి, బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ అంకం సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## పోచంపల్లి గ్రామంలో బీఆర్ఎస్‌కు షాక్ కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

**పాలకుర్తి మార్చి 18(డిడి 9 వార్త)**



పెద్దవంగర మండలంలోని పోచంపల్లి గ్రామంలో రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారాయి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు సమూహంగా ఆ పార్టీకి రాజీనామా చేసి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో ఘనంగా చేరారు ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన ప్రముఖుల్లో కుందురు వర ప్రసాద్ రెడ్డి (సీనియర్ లీడర్) సుధాగాని యకలక్ష్మి మనోహర్ (మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటీసీ), రాసల వెంకన్న (బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు), సుధాగాని సతీష్ (బీసీ సెల్ అధ్యక్షుడు) ఉన్నారు. అదేవిధంగా పార్టీ సీనియర్ నాయకులు బొల్లంకొండ మనోహర్, సుధాగాని అంజన్న, తాండల సోమయ్య, సుధాగాని భరత్ తదితరులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరడం విశేషం ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువవుతున్నాయని ప్రజాసేవే లక్ష్యంగా పనిచేయాలనే ఉద్దేశంతోనే ఈ నాయకులు పార్టీలో చేరారని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన గౌరవం, గుర్తింపు లభిస్తుందని హామీ ఇచ్చారు పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో తమకు తగిన ప్రాధాన్యం లభించకపోవడంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారంలో విఫలమవుతున్నారని భావించి కాంగ్రెస్ పార్టీని ఎంచుకున్నామని తెలిపారు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలకు మెరుగైన సేవ చేయాలని సంకల్పించుకున్నామని వెల్లడించారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కొత్తగా చేరిన నాయకులకు స్వాగతం పలికారు. ఈ చేరికతో పోచంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరిందని స్థానిక నాయకులు అభిప్రాయపడ్డారు

## యువతకు సువర్ణావకాశం!!

- **ఎన్‌టీపీసీ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ**
- **డీజీసీఏ, టాలీ కోర్సులలో దరఖాస్తుల ఆహ్వానం**
- **ఎన్‌టీపీసీ సిఎస్ఆర్-సిడి ప్రత్యేక చొరవ**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 18 (డిడి9 వార్త):**

కంప్యూటర్ నైపుణ్యాల ద్వారా ఉపాధి పొందాలనుకునే యువతీ యువకులకు ఎన్‌టీపీసీ సిఎస్ఆర్‌సిడి విభాగం ఒక అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తున్నట్లుగా కంపెనీ ప్రతినిధులు ప్రకటన చేశారు. ప్రస్తుత కాలంలో డిజిటల్ నాలెడ్జ్ అవసరాన్ని గుర్తించిన సంస్థ, అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా డీజీసీఏ, టాలీ విత్ జీఎస్‌టీ కోర్సులలో ఉచిత శిక్షణను నిర్వహించ తలపెట్టింది. నిరుద్యోగ యువత ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవడం ద్వారా అకౌంటింగ్, కంప్యూటర్ అప్లికేషన్లలో పట్టు సాధించి తమ ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుచుకోవచ్చు. శిక్షణ పొందగోరు ఆసక్తి గల అభ్యర్థులు తమ వివరాలను నమోదు చేసుకోవడానికి మార్చి 30, 2026 వరకు గడువు సమయం ఉన్నట్లు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ కోసం, మరిన్ని వివరాల కొరకు చిలుముల శంకర్ (9794180335), గోపు కార్తిక్ (8106044670) అనే ప్రతినిధులను సంప్రదించవలసిందిగా కంపెనీ ప్రకటనలు వివరాలను వెల్లడించారు. నాణ్యమైన శిక్షణతో పాటు భవిష్యత్తులో స్థిరపడటానికి ఈ శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయి అని






అర్హులైన అభ్యర్థులు ఆలస్యం చేయకుండా వెంటనే తమ పేర్లను నమోదు చేసుకుని ఈ సువర్ణావకాశాన్ని వినియోగించుకోవాలి అని కోరారు. ఎన్‌టీపీసీ సామాజిక బాధ్యతలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమం స్థానిక యువతకు ఎంతో ప్రయోజనకరంగా ఉండనుంది. అభ్యర్థులు పైన పేర్కొన్న ఫోన్ నంబర్లకు కాల్ చేసి తరగతుల సమయం, వేదిక వివరాలను అడిగి తెలుసుకోవచ్చు.

## మొక్కజొన్న రైతులకు మద్దతు ధర కల్పించాలి

- **అసెంబ్లీలో కడియం శ్రీహరి డిమాండ్**

**జనగామ మార్చి 18 (డిడి 9వార్త )బ్యూరో**

రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు మద్దతు ధర లేక తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని, తక్షణమే మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అసెంబ్లీలో డిమాండ్ చేశారు. జీరో అవర్‌లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మొక్కజొన్న సాగు విస్తీర్ణం పెరిగినా రైతులకు సరైన ధర లభించడం లేదన్నారు. కేంద్రం ప్రకటించిన రూ.2400 మద్దతు ధరకు బదులుగా వ్యాపారులు రూ.1600-1700కే కొనుగోలు చేస్తుండడంతో రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకుని వ్యవసాయ శాఖ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర చెల్లించాలని కోరారు. దీనిపై శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు స్పందిస్తూ, మక్కల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై ప్రభుత్వం పరిశీలన చేస్తున్నదని తెలిపారు. త్వరలోనే రైతులకు మద్దతు ధర అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## వీర బైరాన్‌పల్లిగా నామకరణం చేయాలి: ఎమ్మెల్యే డా. పల్లా విజ్ఞప్తి

**జనగామ మార్చి 18 (డిడి 9 వార్త)**

తెలంగాణ సాయుధ పోరాటంలో బైరన్‌పల్లి గ్రామ ప్రజల త్యాగాలను గౌరవిస్తూ ఆ గ్రామానికి "వీర బైరాన్‌పల్లి"గా నామకరణం చేయాలని జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి కోరారు. ఈ మేరకు మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతిపత్రం సమర్పించారు. బైరన్‌పల్లి, కూటిగల్, లింగాపూర్ గ్రామాలను చారిత్రక ప్రదేశాలుగా ప్రకటించి, పర్యాటకంగా అభివృద్ధి చేయాలని సూచించారు. అమరవీరుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు, ఈ చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.







# వేములనర్వ వేణుగోపాల స్వామి గుట్టపై గుప్త నిధుల కోసం తవ్వకాలు

- **రెండు రోజుల కొనసాగుతున్న తవ్వకాలు గ్రామపంచాయతీ పాలకవర్గం కనుసన్నల్లో పనులు జరుగుతున్నట్లు ఆరోపణ**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(మార్చి18):**

కేశంపేట మండలం వేముల నర్వ గ్రామ శివారు నంబయ్య గుట్టపై వెలసిన వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో గుప్తనిధుల కోసం గత రెండు రోజులుగా తవ్వకాలు చేస్తున్నారు.గ్రామపంచాయతీ పాలకవర్గం కనుసన్నల్లో ఈ వ్యవహారం నడుస్తున్నట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి.దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో తవ్వకాలు జరుగుతున్న దేవాదాయ శాఖ అధికారులు కనీసం పట్టించుకోకపోవడం శోచనీయం. గత రెండు రోజులుగా గుట్టపై జరుగుతున్న తవ్వకాలపై గ్రామంలో విస్తృత చర్చ జరుగుతున్న సర్పంచ్ ఉప సర్పంచ్లు స్పందించడం లేదు.



ప్రజలు అనుకున్నట్లుగా పాలకవర్గం కనుసన్నల్లో నడుస్తుంది అనడానికి సర్పంచ్ అర్చకులు వేణుగోపాల్ శర్మ వ్యవహారం బలం చేకూరుస్తుంది. రెవిన్యూ మైనింగ్ దేవాదాయ శాఖ అధికారులు స్పందించి గుట్టపై అక్రమ తవ్వకాలు జరిపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూద్దాం.

# బొలెరో వాహనాన్ని ఢీకొన్న ఇసుక లారీ... అతివేగమే ప్రమాదానికి కారణమా..



- **నలుగురు కూలీలకు తీవ్ర గాయాలు..**

**మణుగూరు. మార్చి 18(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం,దుగినేపల్లి గ్రామం వద్ద మిర్చి కూలీలతో వెళ్తున్న బొలెరో వాహనాన్ని గుర్తు తెలియని ఇసుక లారీ ఢీ కొట్టింది.కూలీలంతా మణుగూరు మండలం, సమితి సింగారం గ్రామానికి చెందినవారు. సకాలంలో స్పందించిన 108 సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని ఈ ఎమ్ టి శ్రీను వైద్య పరీక్షలు నిర్వహించి,మెరుగైన వైద్య సేవల కోసం మణుగూరు వంద పడకల ఆసుపత్రి కి తరలించి, ప్రాథమిక చికిత్స అందించి,మెరుగైన వైద్య చికిత్స కోసం అక్కడినుండి భద్రాచలం ఆసుపత్రికి తరలించారు.క్షతగాత్రులలో మణుగూరు మండలం, సమితి సింగారం గ్రామానికి చెందిన ధరావత్ లక్ష్మి,మునిషాయమ్మ, జి లక్ష్మీ, లకి అనే నలుగురు మహిళా కూలీలకు చేతులు విరిగినట్టు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.



# నిడిగొండలో అభివృద్ధి పనులకు శ్రీకారం

**జనగామ మార్చి18( డిడి 9వార్త ) బ్యూరో**


స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ఆదేశాల మేరకు జనగామ జిల్లా నిడిగొండ గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ₹10 లక్షలతో VO భవనానికి శంకుస్థాపన చేయడంతో పాటు ₹20 లక్షల సిసి రోడ్డు పనులకు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, లింగాల జగదీష్ రెడ్డి, మాసన్ పల్లి లింగాజీ, కోళ్ల రవి గౌడ్, రాపోలు రామ్మూర్తి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ బొమ్మ వీరస్వామి గౌడ్, ఉప సర్పంచ్ లక్ష్మారెడ్డి, ప్రజలు హాజరయ్యారు.



# జనగామ సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**జనగామ , మార్చి 18 (డిడి 9వార్త )**

జనగామ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిలిచిపోయిన అంశాన్ని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించారు. డిసెంబర్ 2023 నుంచి రోడ్ల నిర్మాణ పనులు పూర్తిగా ఆగిపోయాయని, ఎంఆర్ఆర్, సీఆర్ఆర్, పంచాయతీరాజ్, హ్యామ్, ఆర్అండ్‌బి కింద మంజూరైన రహదారుల పనులు ప్రారంభం కాలేదని ఆయన వెల్లడించారు. గ్రామాలు, పట్టణాల్లో రహదారుల దుస్థితి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రోడ్లుసరిగాలేకపోవడంతోకొత్తబస్సులు ఇవ్వడంలో కూడా అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని విమర్శించారు. అదేవిధంగా హుస్నాబాద్ వైపు బ్రిడ్జి మరమ్మతులు, చీటకోడూరు, బండనాగారం-కట్కూర్, లద్దునూరు-వంగపల్లి రహదారి పనులు ఆలస్యమవుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.హ్యామ్,పంచాయతీరాజ్ కింద మంజూరైన పనులకు టెండర్లు కూడా పూర్తికాకపోవడం దురదృష్టకరమని అన్నారు.







# వైభవంగా మధున పోచమ్మ ఆలయ మొదటి వార్షికోత్సవ వేడుకలు!!

- **భక్తిప్రపత్తుల మధ్య గణపతి హోమం**
- **లోక కల్యాణార్థం శాస్త్రోక్తంగా హోమ గుండంలో పూర్ణాహుతి**
- **వేద మంత్రోచ్చారణలతో పునీతమైన మార్కండేయ కాలనీ**
- **తరలివచ్చిన భక్తులు.. అమ్మవారికి ప్రత్యేక పూజలు, నైవేద్యాలు**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 18 (డిడి9 వార్త):**

రామగుండం 49వ డివిజన్ మార్కండేయ కాలనీలోని రాజేష్ థియేటర్ ముందు ఉన్న మధున పోచమ్మ అమ్మవారి ఆలయ మొదటి వార్షికోత్సవ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. గత వారం జరిగిన బోనాల పండుగ కొనసాగింపుగా, ఈ రోజు ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉదయాన్నే 'గణపతి హోమం' శాస్త్రోక్తంగా నిర్వహించారు. లోక కల్యాణం కోసం, భక్తులందరికీ విఘ్నాలు తొలగి శుభం కలగాలని కోరుతూ వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. హోమ గుండం నుండి వెలువడిన పవిత్ర ధూపంతో ఆలయ పరిసరాలు పునీతమయ్యాయి. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గోదావరిఖని, చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు చేసుకున్నారు. మేయర్ మహంకాళి స్వామి పాల్గొని కొబ్బరికాయ కొట్టి పూజలో పాల్గొన్నారు, స్థానిక కార్పొరేటర్ సాగి సంతోష్ రావు దంపతులు, ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వార్షికోత్సవం సందర్భంగా భక్తుల కోసం ప్రత్యేక అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు. గత వారం బోనాల పండుగను, నేడు మొదటి వార్షికోత్సవ గణపతి హోమాన్ని విజయవంతం చేసిన భక్తులకు ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. అమ్మవారి కృపతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.




# ఆశ్రమ విద్యార్థులకు బట్టలు పంపిణీ చేసిన గోపి రజక

**జనగామ , మార్చి 18(డిడి 9వార్త )**

రామంతపూర్‌లోని డాన్ బాస్కో అనాథ పిల్లల ఆశ్రమాన్ని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక సందర్శించారు. ఆశ్రమంలోని విద్యార్థుల పరిస్థితిని తెలుసుకుని, వారి విద్యాభ్యాసంపై ప్రశంసలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు దుస్తులు పంపిణీ చేసి, ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సమాజానికి తిరిగి సేవ చేయాలనే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సందేశాన్ని ఆయన గుర్తుచేశారు.





## యువత క్రమశిక్షణతో లక్ష్యాన్ని సాధించాలి

- **పస్రా ఎస్సై తాజొద్దీన్ వినూత్న కార్యక్రమం**

**గోవిందరావుపేట, మార్చి18( డి డి 9 వార్త):**

పస్రా ఎస్సై తాజొద్దీన్ యువతలో మార్పు తీసుకురావడానికి చేపట్టిన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. క్రమశిక్షణ, బాధ్యతా యుత జీవనం, లక్ష్య సాధనపై యువతకు అవగాహన కల్పిస్తూ ఆయన చూపించిన చొరవ ప్రశంసనీయంగా మారింది. ఈ సందర్భంగా ఎస్సై తాజొద్దీన్ మాట్లాడుతూ, జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే క్రమశిక్షణ తప్పనిసరి అని స్పష్టం చేశారు. లక్ష్యాలను నిర్దేశించుకోవడం మాత్రమే కాదు, వాటిని సాధించడంలో పట్టుదల, అంకితభావం కీలకమని ఆయన పేర్కొన్నారు. క్రమశిక్షణతోనే ఆత్మవిశ్వాసం పెరిగి, యువత తమ గమ్యాన్ని చేరుకోగలరని వివరించారు. ప్రత్యేకంగా యువతలో మార్పు తీసుకురావడానికి ఎస్సై స్వయంగా ముందుకొచ్చి ద్విచక్ర వాహనాలపై, ట్రిపుల్ రైడింగ్ వంటి ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అలాగే వ్యక్తిగత శుభ్రత, ప్రెజెంటేషన్ కూడా ముఖ్యమని చెబుతూ కొంతమంది యువకులను స్వయంగా సెలూన్‌కు తీసుకెళ్లి హెయిర్ కటింగ్ చేయించడం విశేషం. క్రీడలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు యువతను సక్రమ మార్గంలో నడిపిస్తాయని, ప్రభుత్వ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యువత విద్యా, క్రీడా రంగాల్లో రాణించి సమాజంలో గౌరవప్రద స్థానాన్ని సంపాదించాలని ఆకాంక్షించారు. యువతకు మార్గదర్శిగా నిలుస్తూ, సామాజిక బాధ్యతతో పనిచేస్తున్న ఎస్సై తాజొద్దీన్‌పై మండలంలోని ప్రజలు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.




## ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి..

- **కొత్తూరు సీఐ నరసయ్య**
- **రంజాన్, ఉగాది, శ్రీరామనవమి పండుగల నేపథ్యంలో కొత్తూరు పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ సమావేశం**

**కొత్తూర్ మార్చ్ 18 (డి డి 9 వార్త ప్రతినిధి ):**

భిన్నత్వంలో ఏకత్వం భారతదేశం ప్రత్యేకత అని కొత్తూరు సీఐ నరసయ్య అన్నారు.బుధవారం కొత్తూరు పోలీస్ స్టేషన్ లో సిఐ నర్సయ్య ఆధ్వర్యంలో రంజాన్,ఉగాది,శ్రీరామనవమి పండుగల నేపథ్యంలో కొత్తూరు పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ సమావేశం చేశారు .ఈ సందర్భంగా సిఐ నరసయ్య మాట్లాడుతూ.. మన సంప్రదాయాలను గౌరవిస్తూ శాంతియుత, ఆహ్లాదకర వాతావరణంలో భక్తి భావంతో రంజాన్,ఉగాది, హనుమాన్ జయంతి,శ్రీరామనవమి పండుగలను నిర్వహించుకోవాలని అన్నారు. శాంతియుత, ఆనంద వాతావరణంలో,ఒకరి మతాచారాలను మరొకరు గౌరవించుకుంటూ భక్తిశ్రద్ధలతో రంజాన్,ఉగాది,శ్రీరామనవమి వేడుకలను నిర్వహించుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై గోపాలకృష్ణ, సిబ్బంది, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాలలో కమిటీల సమావేశం

**డీ డీ 9 వార్త, ములుగు :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు ములుగు నందలి 21 గ్రామ పంచాయతిలలోని 39 అంగన్వాడి కేంద్రాలలో మరియు ములుగు మున్సిపాలిటీలోని 3 అంగన్వాడి కేంద్రాలలో కమిటీ మీటింగులను గ్రామపంచాయతీ సర్పంచ్, మున్సిపాలిటీ కౌన్సిలర్స్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది.

ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ:

- గ్రామ సర్పంచ్ / వార్డు సభ్యుడు అధ్యక్షుడు
- అంగన్‌వాడీ వర్కర్ - సభ్య కార్యదర్శ ఆశ వర్కర్లు ఏఎన్ఎం ఎస్ హెచ్ మహిళలు, తల్లులు కమిటీ సభ్యులు, స్థానిక పెద్దలు / ఉపాధ్యాయులు సభ్యులుగా ఉండడం జరుగుతుంది.

ఇందులో భాగంగా ములుగు మున్సిపాలిటీలోని బండారుపల్లి లో నిర్వహించిన ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ మీటింగ్ అధ్యక్షులు శ్రీ కే శెట్టి నవీన్, గారు బండారుపల్లి అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు, గర్భిణీ మరియు బాలింతలకు అంగన్వాడీల ద్వారా అంధించే సేవల గురించి నేరుగా లబ్ధిధరులతో ముచ్చటించి తెలుసుకొని , అదే విధంగా లబ్దిదారులను అంగన్వాడి కేంద్రాలకు వచ్చి భోజనం చేయవలసిందిగా తెలియచేసారు. ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నిర్వహిచబడిన ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ మీటింగ్ అధ్యక్షులుగా శ్రీమతి దివ్య (కౌన్సిలర్) వ్యవహరిచించారు.పిల్లలకు, గర్భిణీ మరియు బాలింతలకు పోషకాహార ఆవశ్యకతను వివరించారు. ప్రీస్కూల్ పిల్లలకు ఒక జత అంగన్వాడీ యూనిఫాం ని పంపిణీ చేయడం జరిగినది. పోషకాహార పంపిణీచేస్తూ అంగన్వాడీ సేవలను మెరుగు పరచడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు, అదేవిధంగా బాల్య వివాహాల నిర్మూలనకు కృషిచేయాలని ఒక వేల ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1098కి సమాచారం అందించవలసిందిగా శ్రీమతి శిరీష , సి.డి.పి.ఓ -ములుగు గారు తెలిపారు.. ఈ కార్యక్రమం లో కేశెట్టి నవీన్ (11వ వార్డు కౌన్సిలర్), సుస్మిత పొడాల(10వ వార్డు కౌన్సిలర్), సిలువేరు సాంబయ్య(13వ వార్డు కౌన్సిలర్), ములుగు మున్సిపాలిటీ , శిరీష , సి.డి.పి.ఓ - ములుగు, కమరున్నిస బేగం ములుగు సెక్టార్ సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్స్ కవిత, ఏఎన్ఎం గర్భిణులు మరియు బాలింతలు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక

- **పాల్గొన్న ములుగు పట్టణ 19వార్డు కౌన్సిలర్ పొడాల ఓం ప్రకాశ్**
- **99 రోజుల ప్రణాళికలో భాగంగా పారిశుధ్య పనులు ప్రారంభం, అంగన్వాడీకేంద్రాల తనిఖీలు నిర్వహించిన ప్రకాష్**

**డీ డీ 9 వార్త, ములుగు :**



తేది: 18.03.2026 బుధవారం రోజున ములుగు పట్టణ కేంద్రంలోని 19 వార్డు నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేసిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 19 వార్డు కౌన్సిలర్ మరియు బీసీ సెల్ మండల అధ్యక్షులు పొడాల ఓం ప్రకాష్‌గారు పారిశుధ్య పనులను ప్రారంభించి అలాగే అంగన్వాడీ కేంద్రాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పొడాల ఓం ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రతి గ్రామంలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటు చేయడం జరిగింది అని, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గ్రామంలో ప్రతి పనిని దగ్గరుండి మరి గ్రామ అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు పని చేసి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని, అలాగే గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ముఖ్యముగా గ్రామంలో తాగునీటి సమస్య, పారిశుధ్య సమస్యలను, అంగన్వాడీ సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నాం అని అన్నారు. అలాగే గ్రామంలో రోడ్డు, డ్రైనేజ్ సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరించి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మున్సిపల్ వైస్ చైర్మన్ ఆసియా షాహిన్ రియాన్ మీర్జా, కౌన్సిలర్లు గుంటోజు పావని నిరంజన్, యాసం వసంత రవి కుమార్, గుగ్గిళ్ళ దివ్య సృజన్, కోగిల లక్ష్మి, ఆంగోత్ పద్మ దేవ్ సింగ్, కేశెట్టి నవీన్, కుతుబొద్దిన్, సాంబయ్య, బైకాని సునీత ఓదెలు, కొత్త సురేందర్, అంగన్వాడీ టీచర్ లక్ష్మి, వార్డు పెద్దలు చిందం రాయమల్లు, లక్ష్మి, గంధ్రకోట కుమార్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మైనారిటీ సోదరుల ఇబ్బందులకు చెక్

- **అండర్‌పాస్ రహదారికి తక్షణ చర్య**
- **హర్షం వ్యక్తం చేస్తూ శేఖర్ ముదిరాజ్ కుకృతజ్ఞతలు తెలిపిన మైనారిటీ సోదరులు**

**రాజేంద్రనగర్ మార్చి 18 డిడి 9వార్త**






కిస్మత్‌పూర్ 122 డివిజన్ పరిధిలోని దర్గా కలీజ్ ఖాన్ - హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్ అండర్‌పాస్ వద్ద రహదారి గుంతలమయంగా మారి తీవ్రంగా దెబ్బతింది.ఈ మార్గం ద్వారా మైనారిటీ సోదరులు శ్మశానవాటికకు వెళ్లాల్సి ఉండటంతో,వర్షపు నీరు, బురద, గుంతల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను స్థానికులు కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించారు.సోంత ఖర్చులతో రహదారిపై రెడీమిక్స్ మిశ్రమం పోసి తాత్కాలిక మరమ్మత్తులు చేయించారు. దీంతో శ్మశానవాటికకు వెళ్లే ప్రజలకు ఇబ్బందులు తొలగిపోయాయి. ఈ సందర్భంగా స్థానిక మైనారిటీ సోదరులు మాట్లాడుతూ.. తమ సమస్యను తక్షణమే పరిష్కరించిన శేఖర్ ముదిరాజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే నాయకుడిగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ షనవాజ్, మాజీ వార్డు మెంబర్ శాదత్ బేగ్,సాయి యాదవ్,ప్రేమ్ కుమార్,ఈగ లక్ష్మణ్,అరుణ్ గంగని తదితరులు పాల్గొన్నారు.

# దండకారణ్యంలో ఆటవిడు పుగా అన్నలు...!!

- **మిలట్రీ కమిటిమొత్తానికి తుపాకులతో సరెండర్ ,,**
- **పెద్దమొత్తం కోట్లలోడబ్బులతో డంప్ చిక్కెను,,,**
- **రెండొవిడతలోచత్తీష్ గడ్,3వ విడతన ఒడిశాలో,,,,**
- **ఓడిశా ప్రభుత్వం మవొయిస్టు లకు ఆహ్వానం పలికె,,,**
- **జనజీవనంలోకి అడుగుపెడు తున్నఅన్నలకుఅన్నివిధాలుగ ఆదుకుంటామని డి జి పి కూడా తెలిపె,,,**








**ఏటూరునాగారంక్రైం డిడి9వార్త మార్చి18**

అడవిలో అన్నలకు ఆయువుపట్టుగా ఉన్నదండకారణ్యంను వదిలేసి భారీమొత్తంలో లొంగిపోయారు మిలట్రి టీమ్ తుపాకులతో ఒడిశాప్రభుత్వం, డి జి పి ఎదుటలొంగిపోవడం కలకలం రేపింది చత్తీష్ గడ్ లో భారీ ఎత్తున లొంగిపోయిన విషయం విదితమె అయింది బాగాపట్టున్న ఈరాష్ఠంలో పెద్దకేడర్ అంతా వివద ఎన్ కౌంటర్లలో మృతిదారు మిగిలింది మిలట్రిటీమ్ మాత్రమె ఉంది అయితె ఆపరేషన్ కగార్ మార్చి 30 డెడ్ లైన్ దగ్గరపడుతుంది తుపాకుల తూటాలకు బలవ్వడం ఎందుకని నిశ్చయించుకుని లొంగిపోయారు

**అన్నలకు ఆహ్వానంపలికినప్రభుత్వం,,,!!**
లొంగిపోయిన మావొయి స్టులకు భారీ ఎత్తుననజ రాన పలికింది ఆహ్వానిస్తు అన్నివిధాలుగా ఆధుకుంటామని ప్రభుత్వం హమి ఇచ్చింది,,ఈక్రమంలోనె అందుకుకావలసిన ఏర్పా ట్లను చేశారు,పునరావాసం కల్పించుటకు పటిష్టమైన చర్యలను చేపట్టింది, ప్రభుత్వానికి కూడా నక్సల్స్ పెద్ద ఎత్తున లొంగిపోవడం అదనపుభారం తగ్గిన ట్లయింది, అడవుల్లొ మొహ రించిన పోలీసు బలగాలు వెనక్కువచ్చెందుకు పూను కుంటున్నారు

**పోలీసులకు చిక్కిన భారీగా నగదు,బంగారం,,,!!**
ఒడిశాసరిహద్దు,,దండకారణ్యంలోని మిలట్రి టీమ్ అంతా పోలీసులకు లొంగిపోవడం ఆశ్చర్యం వేస్తుంది ఇదిలా ఉండగా అన్నలు దాచిన భారీడంప్ పోలీసులకు చిక్కింది ఇందులొ కోట్లలొనగదు,, బంగారం కూడ మొద్దమొత్తంల ఉంది పోలీసులకు వీటిని చూసి ఆశ్చర్యపోయారు ఓకొక్కప్రభుత్వం వద్ద లొంగిపోయిన మావొయిస్టుల వద్దా ఎత్తున కోట్లలొనగదు,,బంగారం బిస్కెట్లరూపంలొ బయటపడటం బట్టిచూస్తె అడవుల్లొ ఇంకెంతనిలువలు ఉన్నాయె అనెసందేహాలు వస్తున్నాయి,,మల్లొజుల వేణుగోపాల్ చెప్పింది నిజమనెది తెలుస్తుంది

---

# కాటాపురం రామాలయంకు ఇకప్రగతిరోజులు,,,!!

- **రామాలయం కమిటీ ఎన్నిక ఘనంగా నిర్వహణ,,,**
- **సర్పంచ్ శ్రీ దిడ్డి మోహన్ రావు ఆధ్వర్యంలోఎన్నికలు,,,**
- **కాటాపూర్ గ్రామంలోరామల యంకు మంచిరోజులు,,,**
- **గ్రామ కమిటీ ఎన్నికలు సర్పంచ్ శ్రీ దిడ్డి మోహన్ రావు ఆధ్వర్యంలో,,,**
- **ఘనంగా,శాంతియుత వాతా వరణంలో,,,**
- **నిర్వహించబడ్డటం ఎంతో సంతొషం,,.**





**ఏటూరునాగారం క్రైండిడి9 వార్త మార్చి 18**

గ్రామ అభివృద్ధి, ఆలయ నిర్వహణలో ప్రజల భాగస్వా మ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించారు సజావుగాసాగడంవిశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయంను తెలిపారు ఎన్నిక ప్రక్రియ పారదర్శకంగా, ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా సాగాయి గ్రామ ప్రజలు ఎంతో ఉత్సాహంతో పాల్గొనడం ద్వారా ఈ ఎన్నిక విజయ వంతమయ్యాయి. ఎన్నికల అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను సర్పంచ్ అభినందిస్తూ, రామాలయం అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. ఆలయానికి సంబంధించిన అన్ని కార్యక్రమాలు సక్రమంగా నిర్వహిస్తూ, గ్రామ ప్రజల సహకారంతో ముందుకు సాగాలని కోరారు. సర్పంచ్ మాట్లాడుతూ, "గ్రామంలోని ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుంది. రామాలయం మన అందరి ఆధ్యాత్మిక కేంద్రం. దాని అభివృద్ధికి అందరూ సహకరించాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలోఉపసర్పంచ్ పాలకుర్తి బాబు, మేడిశెట్టి సమ్మయ్య, ఆత్మ డైరెక్టర్ మర్రి నరేష్ ,తోట నరసయ్య, మద్దూరి రాములు, మాజీ సర్పంచ్ మేడి శెట్టి నరసింహయ్య, మాజిఎంపిటిసి దానక నర్సింగరావు, మాజి కో ఆప్షన్ దిల్వర్ ఖాన్, ఇందారపు లాలయ్య, కుసుమ వెంకటేశ్వర్లు,సయ్యద్ హుస్సేన్ తోట సత్యం,పాలకుర్తి రవి, గడ్డం సత్యం,గండు సదయ్య,పల్నాటి సత్యం, పాలకుర్తి రవి, గండు సదయ్య, శనిగరం చిరంజీవి, ఓర్సు రామారావు, ముట్టెం లక్ష్మయ్య,యూత్ నాయకులు తడక హరీష్,దిడ్డి రంజిత్, అనిల్ గడ్డం రవికిరణ్,అచ్చ రాకేష్, మారుతి, రాకేష్ శెట్టిపల్లి సతీష్, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, యువకులు, మహిళలు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

**నూతన అధ్యక్షుడిగా కోడి సతీష్,,!!**
రామాలయ కమిటి నూతన అధ్యక్షుడిగా కోడిసతీష్ ఎన్నికయరు ఈసందర్భంగా మాట్లాడుతు ఆయన సందేశం అందరి ఆకట్టుకుంది రామాలయం గ్రామ కమిటీకి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కోడి సతీష్ ఈ సందర్భంగా మాట్లాడారు. ఆయన ప్రసంగం గ్రామ ప్రజలను ఎంతో ఆకట్టుకుంది. ఆలయ అభివృద్ధి, గ్రామ ఐక్యత, సేవా కార్యక్రమాల ప్రాముఖ్యతపై ఆయన స్పష్టంగా వివరిం చారు. అధ్యక్షుడు కోడి సతీష్ మాట్లాడుతూ, "రామాలయం మన గ్రామానికి ఆధ్యాత్మిక కేంద్రమే కాకుండా ఐక్యతకు ప్రతీక. ఆలయ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరం. గ్రామ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పారదర్శకంగా కమిటీ పనులు నిర్వహిస్తాను" అని తెలిపారు. ఇంకా ఆయన ,ఆలయంలో శుభ్రత, పూజా కార్యక్రమాల నిర్వహణ, పండుగల నిర్వహణను మరింత ఘనంగా చేపట్టాలని, యువతను సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని పేర్కొన్నారు. గ్రామ ప్రజల సూచనలు తీసుకుంటూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు. కోడిసతీష్ ప్రసంగం అందరినీ ప్రేరేపించగా, ఆయన నాయకత్వంపై గ్రామ ప్రజలు విశ్వాసం వ్యక్తం చేశారు

**కాటాపూర్ రామాలయ గ్రామ కమిటీ,,,!!**
అధ్యక్షులు: కోడి సతీష్ కుమార్ ,,
ఉపాధ్యక్షులు: గండు బిక్షపతి
ప్రచార కార్యదర్శి పల్నాటి సత్యం
కార్యదర్శి:గంగేల్లి విజయ్
వర్కింగ్ ప్రెసిడెంట్ : గండు నరేష్
ఈసీ మెంబర్స్ తిరువాయిముడి సతీష్ కోరం శేఖర్ పుల్లూరి రాజు నెల్లుట్ల రాము సంగెం రాజు శనిగరం చిరంజీవి,




## పారిశుద్ధ్యంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

- **ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలి**
- **క్రమం తప్పకుండ కాలనీలు బస్తీలు పీవీఎన్ఆర్ పై పారిశుద్ధ్య పనులు నిర్వర్తించాలి**
- **జోనల్ కమిషనర్ మంద మకరందు ఐఎఎస్**

**రాజేంద్రనగర్,మార్చి 18 డిడి9 వార్త**

పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ మంద మకరందు,ఐఏఎస్ స్పష్టం చేశారు. ప్రధాన రహదారులు, కాలనీలు, బస్తీలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచడం సిబ్బంది ప్రధాన బాధ్యత అని, విధుల్లో అలసత్వానికి చోటు లేదని ఘాటుగా హెచ్చరించారు. అత్తాపూర్ సర్కిల్‌లో పారిశుద్ధ్య పరిస్థితులను స్వయంగా పరిశీలించిన కమిషనర్, పీవీఎన్ఆర్ ఫ్లైఓవర్‌పై పరిశుభ్రత లోపాలను గమనించి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.రహదారుల ఇరువైపులా పేరుకుపోయిన నిర్మాణ కూల్చివేత వ్యర్థాలు వెంటనే తొలగించి,చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలని తక్షణ ఆదేశాలు జారీ చేశారు. పారిశుద్ధ్య లోపాలు కేవలం పర్యావరణానికే కాకుండా ప్రజల రాకపోకలకు కూడా ఇబ్బందులు కలిగిస్తాయని ఆయన తెలిపారు. అందువల్ల పర్యవేక్షణను కఠినంగా అమలు చేస్తూ, ఫీల్డ్ స్థాయిలో తనిఖీలు పెంచాలని స్పష్టం చేశారు.ప్రజల్లో కూడా బాధ్యత పెరగాల్సిన అవసరం ఉందని, ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయడాన్ని అరికట్టేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అధికారుల మధ్య సమన్వయం బలోపేతం చేసి, పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ పర్యటనలో డిప్యూటీ కమిషనర్ వి.సమ్మయ్య, డీఈఈ తిరుపతి, ఏఈఈ ఆశిష్ తివారి తదితర అధికారులు పాల్గొన్నారు.




---

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**జనగామ మార్చి 18:(డిడి 9వార్త )**

శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ తెలుగు సంస్కృతికి ప్రతీకగా నిలిచే పర్వదినమని ఆమె పేర్కొన్నారు. ప్రతి ఇంట సుఖశాంతులు,ఐశ్వర్యం నిండాలని ఆకాంక్షించిన ఆమె, గత అనుభవాలను పాఠాలుగా తీసుకుని కొత్త సంవత్సరాన్ని ఆశావాదంతో ఆహ్వానించాలని సూచించారు. ఉగాది పచ్చడిలా జీవితంలో సుఖ దుఃఖాలను సమానంగా స్వీకరిస్తూ ముందుకు సాగాలని తెలిపారు. రైతులు, కార్మికులు, యువత, మహిళలు అన్ని వర్గాలు అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని కోరుతూ, వరంగల్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కొత్త సంవత్సరంలో ప్రతి కుటుంబానికి కొత్త ఆశలు, అవకాశాలు కలగాలని ఆమె ఆకాంక్షించారు.



## కూరగాయల సాగుకు పూర్తి మద్దతు

- **రైతులకు మార్కెట్ సదుపాయాలు**
- **కోదండ రెడ్డి**

**రాజేంద్రనగర్ మార్చ్ 18**
**డిడి 9 వార్త**



తెలంగాణలో కూరగాయల సాగు విస్తరణకు ప్రభుత్వం పూర్తి స్థాయి మద్దతు ఇస్తుందని తెలంగాణ రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి తెలిపారు.రైతులకు గిట్టుబాటు ధరలు అందేలా గ్రామ స్థాయిలో మార్కెట్లు ఏర్పాటు చేసే ప్రణాళికలు ఉన్నాయని పేర్కొన్నారు. శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కూరగాయల సాగు విస్తీర్ణం పెంపుతో పాటు స్వయం సమృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అవసరమైన సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు.తక్కువ ఖర్చుతో యంత్రాల వినియోగం, ప్రాసెసింగ్ యూనిట్లు, ఎగుమతుల ప్రోత్సాహంతో రైతుల ఆదాయం పెరుగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రైతులకు సాంకేతిక శిక్షణ,క్షేత్ర పర్యటన నిర్వహించి సర్టిఫికెట్లు అందజేశారు.




## పల్లె దవాఖాన ను సందర్శించిన సర్పంచ్..

- **ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలని సూచన..**

**మణుగూరు. మార్చి 18**
**(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని,కూనవరం గ్రామపంచాయితీ లోని పల్లె దవాఖాన ను బుధవారం నాడు పంచాయతీ సర్పంచ్ శ్రీమతి ఏనిక శ్వేత సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పల్లె దవాఖాన లో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు,ముఖ్యంగా చిన్నపిల్లలకు ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా సర్పంచ్ పేర్కొన్నారు.దవాఖాన లో ఏమైనా సమస్యలుంటే తమకు తెలియచేయాలని, వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూనవరం గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి,సర్పంచ్ శ్రీమతి ఏనిక శ్వేత,ఏనిక బాలకృష్ణ,ANM లు, మరియు ఆశా వర్కర్లు,గ్రామస్థులు పాల్గొన్నారు.



## ములుగు జిల్లా కోర్టులో ఇఫ్తార్ విందు

**డీ డీ 9 వార్త, ములుగు :**



తేదీ 18.03.2026 రోజున సాయంత్రం 5:30గంటలకు జిల్లా కోర్ట్ ఆవరణలో జిల్లా బార్ అసోసియేషన్ మరియు జిల్లా జడ్జి ఎస్. వి. పి. సూర్య చంద్ర కళ ఆధ్వర్యంలో, ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది. ఇ కార్యక్రమం లో సీనియర్ సివిల్ జడ్జి టీ. కన్నయ్య లాల్, జూనియర్ సివిల్ జడ్జి మధులీక తేజ, ముస్లిం సోదరులు గౌస్ షరీఫ్ పాషా, ముజహిద్, మన్సూర్ అలీ, ఈజాజ్ అలీ,మాజీద్,బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంగోజు బిక్షపతి,ఉపాధ్యక్షులు ఎం. మహేందర్, కోశాధికారి బానోత్ స్వామిదాస్,సీనియర్ న్యాయవాదులు ఎం. వినయ్ కుమార్, ఎం. వెంకటేశ్వరరావు ,బి. చంద్రయ్య, బి. సారంగపాణి న్యాయ వాదులు మరియు కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.







## రామగుండంలో ఘనంగా ముగిసిన గ్రామీణ క్రీడా కార్యక్రమం 2025–26

- **జ్యోతినగర్ జడ్పీహెచ్ఎస్ వేదికగా 21 ప్రభుత్వ పాఠశాలల నుంచి 1000 మంది విద్యార్థుల ఉత్సాహభరితంగా**
- **ఖోఖో, వాలీబాల్ పోటీలతో క్రీడా ఉత్సవం**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 18 (డిడి9 వార్త):**




గ్రామీణ విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు నిర్వహించిన గ్రామీణ క్రీడా కార్యక్రమం 2025-26 జ్యోతినగర్ జెడ్పిహెచ్ఎస్ లో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో రామగుండం, అంతర్గాం, పాలకుర్తి, కమాన్పూర్ ప్రాంతాలకు చెందిన 21 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల బాలురు, బాలికలు పాల్గొన్నారు. ఈ క్రీడా ఉత్సవంలో ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. మొత్తం 1000 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని జట్టు భావన, క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణను చాటిచెప్పారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన హెచ్ఓపి చందన్ కుమార్ సమంత కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు. కార్యక్రమం నిర్వహణ పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు ప్రశంసలు వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులలో పోటీ తత్వం, క్రీడా నైపుణ్యం, ఆరోగ్యకర జీవనశైలిని పెంపొందించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషించింది. ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడంలో ఎంతో దోహదపడతాయి.




## కమిషన్లకు కక్కృతి పడి చెక్ డాంలా నిర్మాణం

- **ఇసుక దోచుకుపోయేందుకే చెక్ డాంల నిర్మాణం**
- **సన్న బియ్యం అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే**
- **155 కోట్ల రూపాయలు సన్నబడ్లకు బోనస్ అందించిన ఘనత మాదే**
- **పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు.**

**డిడి9వార్త / పెద్దపల్లి మర్చి 19:**



తెలంగాణ రాష్ట్రంలో మాట ఇచ్చి మనమతిప్పని ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడుతూ.. గతంలో అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి చంద్ర శేఖర్ రావు ఎన్నికలకు ముందు వచ్చి 100 లేదా 200 రూపాయల బోనాసిస్తామని ప్రజలకు కలబొల్లి మాటలు చెప్పి నా వ్యక్తి కెసిఆర్ అని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గం, హుజురాబాద్, ధరంపురి, నియోజకవర్గాలలో ఏ నియోజకవర్గానికి వచ్చిన రైతులకు బోనస్ ఇచ్చింది చూపిస్తామని పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్న సమయంలో 2004 9 మధ్యకాలంలో రైస్ మిల్లర్లలో ఓపెన్ మార్కెట్ ఏర్పాటు చేసి రైస్ మిల్లర్లను పక్కదారి పట్టించి రేషన్ బియ్యాన్ని రీసైకిలింగ్ చేసింది గత ప్రభుత్వంలోనే అన్నారు. 155 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేసిన ఘనత కాంగ్రెస్ దేని అన్నారు. చెక్ డ్యాముల డిజైన్ సరిగా లేక కమిషన్ల కోసం కక్కుర్తి పడి నాసిరకం పనులతో 2014 నుండి 23 వరకు నిర్మించిన చెక్ డ్యాములు ఎండాకాలంలో నిర్మాణం చేపడితే వర్షాకాలంలో కూడిపోయాయని అన్నారు. కేవలం ఇసుకను ఎత్తుకుపోయేందుకే చెక్ డ్యాముల నిర్మాణం చేపట్టారని పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా మానేరులు నదులపై ఎక్కడ నిర్మాణం చేపట్టిన నాసిరకం పనులేనని పేర్కొన్నారు. వేల కోట్ల రూపాయలను గత ప్రభుత్వం నీళ్ల పాలు చేసిందని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లు అంటూ పెద్ద పెద్ద మాటలు చెప్పి ఒక్కరికి ఇచ్చిన దాఖలాలు లేవని ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హ్యాంలో ఒకరికి 5 లక్షల రూపాయల చొప్పున ఇస్తూ ప్రతి నిరుపేదకు డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వాన్ని దేని అన్నారు. శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో ఈ రాష్ట్రంలో దాదాపు నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పు 4 లక్షల 50 వేల ఇండ్లు 22,500 కోట్ల రూపాయలతో 119 నియోజకవర్గాలలో పార్టీలకు అతీతంగా 3500 ఇల్లు ఈ దేశంలోనే ఇచ్చిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. రేషన్ కార్డులు, సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మాది అన్నారు. బై ఎలక్షన్ లతోపాటు సర్పంచ్ ఎలక్షన్ మున్సిపల్ ఎలక్షన్లలో ఘోరపరాజయం పొందాలని గుర్తు చేశారు. మహిళలకు జీరో వడ్డీ 2025 వరకు జమ చేసామన్నారు. గ్రూపు మహిళలకు 11 రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని సైతం తొలగించిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. వందల కుటుంబాలు రోడ్లమీదకి వచ్చాయని అన్నారు. తిరిగి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి సీతక్క సహకారంతో మహిళలకు ఇన్సూరెన్సు కల్పించామని ఈ రాష్ట్రంలో 180 కోట్ల రూపాయలు శ్రీనిధి లింకేజీ రెండు లక్షల రూపాయల వరకు మరణం పొందితే ఇన్సూరెన్స్ వచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. యాక్సిడెంట్ ఎత్తుకు ఆ కుటుంబానికి 10 లక్షల రూపాయలు వచ్చేలా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. దేశంలో ఈ రాష్ట్రంలో డ్వాక్రా మహిళలకు ఇన్ని సౌకర్యాలు కల్పించిన ప్రభుత్వాలు ఏవి లేవని తెలిపారు. ఇందిరా మహిళా క్రాంతి మహిళ శక్తి దాదాపు 1000 బస్సులు డ్వాక్రా సంఘాలను భాగస్వామ్యం చేసి వారికి రుణాలు అందించి చేయూతనందించమన్నారు. మహిళలను కోటి శాలను చేయాలనే ఆలోచనతోనే ఇన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు.

## నూతన సిసి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన..

- **పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు..**
- **గ్రామపంచాయతీ సర్పంచ్..**

**మార్చి 18 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలోని బండ్ల బజార్ వీధిలో నూతన సిసి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సరస్వతి, మరియు ఉపసర్పంచ్ షరీఫుద్దీన్, వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిడెం మోహన్ రావు, ఒకటవ వార్డ్ మెంబర్ గొర్సరాజేష్, హాజరై శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధిలో రోడ్డుకు అత్యంత ప్రాధాన్యం ఉందని, ఈ సిసి రోడ్ నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు. వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగి ప్రజలకు ఉపశమనం కలుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. త్వరగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు రోడ్డును అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.






# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

- **ఇంచార్జ్ తాసిల్దార్ గుర్రం సుధీర్, ఎస్సై పొదిలి వెంకన్న**
- **తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు**

**బోనకల్,మార్చి18,(డీడీ9 వార్త):**

రంజాన్ ఉపవాసాల దీక్ష నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సాయంత్రం ఇఫ్తార్ విందును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ఇన్చార్జి తాహసిల్దార్ గుర్రం సుధీర్,ఎస్సై పొదిలి వెంకన్న ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ముందుగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తాహసిల్దార్ గుర్రం సుధీర్ మాట్లాడుతూ రంజాన్ పండుగ శాంతికి,సోదరభావానికి చిహ్నమని పేర్కొన్నారు.ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని,మత సామరస్యాన్ని కాపాడటంలో ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.ఎస్సై పొదిలి వెంకన్న మాట్లాడుతూ ఈ మాసం సమానత్వం,సౌభ్రాతృత్వానికి ప్రతీక అని, తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ జనరల్ సెక్రెటరీ షేక్ జానీ పాషా,మండల ముస్లిం కమ్యూనిటీ మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా,మైనారిటీ మండల విభాగం అధ్యక్షులు షాజహాన్,మాజీ సర్పంచ్ షేక్ వజీర్,మైనార్టీ మండల ఉపాధ్యక్షులు షేక్ బడే,మైనార్టీ మండల నాయకులు షేక్ దస్తగిరి,షేక్ సాదిక్ పాషా, ప్రజాప్రతినిధులు,వివిధ గ్రామాల ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



# ఈ అవ్వకోసం,,,ఎవరైన అపన్నహస్తం!!

- **కూనూరు అశోకన్నంపెట్టి ఆకలితీర్చె,,,,**
- **ఏటూరునాగారం బస్టాండులో బసచేసె,,,**
- **చలికివనుకుతు,ఎండకు అవ్వకన్నీపెట్టె,,,**
- **కన్నకొడుకులు ఏమైపోయరొ ఉన్నార లేరా,,,**

**ఏటూరునాగాక్రైం,,డిడి9వార్త మార్చి18**

అవ్వకు అపన్నహస్తం అందించి ఆదుకోరేం,,,అవ్వ కన్నొళ్లు కనుచూపు మేరలో లేకపాయె,,,కనీసం మనమైన చేయిచ్చి చేయుత నిద్దాం,అని ఏటూరు నాగారంకు చెందిన కూనూరు అశోకన్న అవ్వ వద్దకు వెల్లి అధైర్య పడకు మేము మీకొడుకులం అనుకో,,,అని ఏడ్వకు అవ్వా ని బువ్వపెట్టి ఆకలితీర్చెను ఇంకేదైన తినబుద్దైతె కొనుక్కో మని ఓ వెయి రూపాయలు చేతిలోపెట్టెను,,బస్టాండులో ఉంటూ చలికివణుకు ఎండకు ఎండుతు దాహంవేసి నోరెండి పోతుండె,,ఏమిటీదౌర్భాగ్యం అని చూసినవాల్లంతా కన్నవాల్లను తల్లిని దూరంచేసిన విదానాన్ని చలించిపోయారు,,

**ఏమైనకొనుక్కొనెందుకు 1000 సాయం చేసె,,,!!**

ఏమైనకొనుక్కనెందుకు బస్టాండులో అనాథగా ఉన్న అవ్వకు నాగేషన్న 1000 రూపాయలు సాయంచేసెను అవ్వ ఎంతొమురిసిపోయెను ఏతల్లికన్నబిడ్డొ నాకు ఆకలితీర్చెనంటు అవ్వ ఆనందబాష్పాలు కార్చెను ఇలంటిబతుకు మరెవ్వరికి రాకూడదని ఆ దేవునికి మొక్కెను చూసినవారంతా అయెపాపం అనిరి ఇంకవ్వరైనా అవ్వు అపన్న హస్తం అంచరా,,,,, తల్లి ఎవరికైనా తల్లేకథాఅను కునే వాల్లెవరైన రావచ్చు,,,





# కాలనీ మధ్యలో ఆర్టీఏ ఆఫీసు

- **ప్రజలకు ట్రాఫిక్ తిప్పలు**
- **ఆర్టీఏ కార్యాలయాన్ని మరో చోటకు తరలించాలి**
- **బీఆర్ఎస్ నేతల డిమాండ్**

**గండిపేట్ మార్చి 18 డిడి 9 వార్త**

మణికొండ శివపురి కాలనీ ప్రధాన రహదారి కూడలిలో ఏర్పాటు చేసిన ఆర్టీఏ కార్యాలయం స్థానికులకు శాపంగా మారిందని బీఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆరోపణలు చేశారు.రోజువారీగా వాహనాల రద్దీ పెరిగి మహిళలు, వృద్ధులు ,పాఠశాల విద్యార్థులు ప్రాణాల మీదకు తెచ్చుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొన్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో బుధవారం ఆర్టీఏ కార్యాలయం వద్ద నిర్వహించిన నిరసనలో "ఆర్టీఏ కార్యాలయాన్ని తరలించాలి మా కాలనీ మాకు ముద్దు వీ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది.కాలనీ మధ్యలో ప్రభుత్వ కార్యాలయం ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల భద్రతను పణంగా పెట్టారని, ట్రాఫిక్ సమస్యను పట్టించుకోకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానిక బిఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ విమర్శించారు. తదనంతరం ట్రాన్స్‌పోర్ట్ డిప్యూటీ కమిషనర్ సదానంద్‌ను కలిసి సమస్యను వివరించగా, ఆయన తాత్కాలికంగా సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే ఇది సరిపోదని,ఆర్టీఏ కార్యాలయాన్ని వెంటనే తరలించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. ఈ ఆందోళనలో స్థానిక నాయకులు, మహిళలు, ప్రజలు భారీగా పాల్గొని తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.



# బోధన్‌లో అక్రమ సిలిండర్ల నిల్వపై అధికారుల ఉక్కుపాదం

**బోధన్, నిజామాబాద్ జిల్లా 18 మార్చి(డీడీ9 వార్త) :**



బోధన్ పట్టణ కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా గృహ అవసరాలకు వినియోగించాల్సిన సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు మళ్లిస్తున్న వారిపై అధికారులు కొరడా ఝుళిపించారు. బుధవారం బోధన్ పట్టణంలోని న్యూ బస్టాండ్ సమీపంలో గల ఒక హోటల్‌పై ఎన్ఫోర్స్‌మెంట్, రెవెన్యూ మరియు పోలీస్ అధికారులు సంయుక్తంగా మెరుపు దాడులు నిర్వహించారు. నమ్మదగిన సమాచారం మేరకు చేపట్టిన ఈ తనిఖీల్లో అక్రమ సిలిండర్లను గుర్తించి సీజ్ చేశారు. ప్రభుత్వం పేదల కోసం అందజేస్తున్న సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను కొన్ని హోటళ్లు మరియు వ్యాపార సంస్థలు అక్రమంగా కొనుగోలు చేసి వాడుతున్నట్లు అధికారులకు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో ఎన్ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దార్ హనుమంతు, ఆర్ఐ నాగేశ్ రావు, పోలీసు బృందం సదరు హోటల్‌లో ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. ఈ తనిఖీల్లో హోటల్ వంటశాల లోపల వెనుక భాగంలో దాచి ఉంచిన 7 సబ్సిడీ వంటగ్యాస్ సిలిండర్లను అధికారులు గుర్తించి తక్షణమే స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ హనుమంతు మాట్లాడుతూ.. గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్యపరంగా వాడటం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. నిబంధనలను అతిక్రమించి అక్రమంగా గ్యాస్ సిలిండర్లను నిల్వ చేసే వారిపై మరియు బ్లాక్ మార్కెట్‌లో విక్రయించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పట్టణంలోని ఇతర వ్యాపార సముదాయాల్లోనూ ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన వెల్లడించారు.